# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 23 డిసెంబర్ 2024 | పేజీలు 8


## గడపగడపకు గిరిధర్ రెడ్డి క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




వేదగిరిపై శ్రీరంగం శ్రీమద్ పరవక్కోట్టై 11వ పీఠాధిపతి

## చిన్న ఆండవన్ స్వామి



**నెల్లూరురూరల్, మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంనకు శ్రీరంగం పరవక్కోట్టై 11వ పీఠాధిపతి చిన్న ఆండవన్ స్వామి వారు విచ్చేసిస్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం స్వామి వారికి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చ కులు ఆలయ చరిత్రను వివరించి తీర్థ ప్రసాదములు మరియు శేషవస్త్రం అందచేశారు. అనంతరం ఆల యంలో వారు విద్యార్థులకు హయగ్రీవ స్తోత్రంను, భక్తులకు దశావతారములులో నరసింహ అవతారం గురించి వివరించి ధనుర్మాసంలో వేదగిరి క్షేత్రంకు రావడం చాలా ఆనందంగా ఉందని భక్తి శ్రద్దలు ఉండే అధికారి ఉండటం సంతోషమన్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరిగోపి శ్రీమద్ పరవక్కోట్టై 11వ పీఠాధిపతి చిన్న ఆండవన్ స్వామి వారిని సత్క రించగా స్వామి వారు ఆశీర్వాదం అంద చేసారు. పై కార్యక్రమంలో ప్రధాన అర్చకులు భాస్క రాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధ రాచార్యులు, రాఘవాచార్యులు, అప్పలాచార్యులు, స్వామి వారి శిష్య బృందం, రంగనాథ స్వామి దేవస్థాన అర్చక సిబ్బంది వేదగిరి క్షేత్రం ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి డివిజన్‌లో

## వైద్యశిబిరాలు ఏర్పాటు చేయండి

డివిజన్ ఇంచార్జ్‌లకు నుడా చైర్మన్ కోటంరెడ్డి పిలుపు



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సిటీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచి తంగా మెడికల్ టెస్టు చేయిం చాలని నుడా చైర్మన్ కోటం రెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి జకీర్ ఆధ్వర్యంలో రెయిన్బో హాస్పటల్ సౌజన్యంతో కోట మటలోని షాది మంజల్ లో ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కోటంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాకీర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమ న్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయమన్నా రు. మెడికల్ క్యాంపుకి వచ్చిన ప్రజలకు రెయిన్బో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. ప్రతి డివిజన్లో ఇలాంటి మెడికల్ క్యాంపులు పెడితే నిరుపేదలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఇప్పటికే నారాయణ హాస్పిటల్ వైద్యులు పలుచోట్ల మెడికల్ క్యాంపులు పెడుతున్నారన్నారు. రెయిన్బో హాస్పిటల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలను ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, రెయిన్బో హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల కుటుంబ సభ్యులు

**ఎమ్మెల్యే తనయుడు కాకర్ల సంహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు**

**కలిగిరి, మేజర్‌న్యూస్:** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల సంహిత్ పుట్టినరోజు సందర్భంగా వింజమూరులోని తిరుమల నగర్‌లో వేంచేసి యున్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుమలచార్యులు అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన తల్లిదండ్రులు కాకర్ల వెంకట సుబ్బానాయుడు మస్తానమ్మ, కుమారుడు కాకర్ల సంహిత్‌లు ఉన్నారు.


**ఎమ్మెల్యే తనయుడు కాకర్ల సంహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు**


ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల సంహిత్ పుట్టినరోజు సందర్భంగా వింజమూరులోని తిరుమల నగర్‌లో వేంచేసి యున్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో వెంకటే శ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరు మల చార్యులు అర్చన చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన తల్లి దండ్రులు కాకర్ల వెంకట సుబ్బానాయుడు మస్తా నమ్మ, కుమారుడు కాకర్ల సంహిత్ తదితరులు ఉన్నారు.



## శ్మశానానికి దారేదీ.?



**కోడలూరు, మేజర్‌న్యూస్:** కొడవలూరు, బొడ్డువారిపాలెం గ్రామంలో వృద్ధుడు మృతి చెందాడు. శ్మశా నానికి దారిలేక పంటపొలాల మోకాళ్ళ లోతు బురదలో అతికష్టమీద మృతదేహానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో 15 అడుగులు వెడల్పు ఉన్న శ్మశానం దారిని రైతులు ఆక్రమించడంతో శ్మశానం దారి 2 అడుగుల వెడల్పు దారిగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. కొడవలూరు, బొడ్డువారిపాలెం గ్రామంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొడవ లూరు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బొడ్డువారిపాలెం శ్మశానం దారి అక్రమణ ను తొలగించి స్మశానానికి దారి చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ఎంపికైన దివ్యాంగులకు మూడునెలల్లో ఉచితంగా సహాయ పరికరాలు

## – ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** అంగవైకల్యం కలిగిన వారి అందరికి వారికి అవసరమైన సహాయ పరకాలను ఉచితంగా గుర్తింపు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పలమనేరు నియోజకవర్గం శాసన సభ్యులు యన్.అమరనాద్ రెడ్డి పేర్కొన్నారు.భారత ప్రభుత్వ సంస్థ (ఏఎల్ ఐ ఎంసిఓ ) ద్వారా జిల్లాలో ఈ నెల 17 నుండి 24వ తేది వరకు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు ఉచితంగా సహాయ పరికారములు నమోదుకు ప్రత్యేక గుర్తింపు శిబిరం లో బాగంగా ఆదివారం పలమనేరు మున్సిపాలిటీ, ప్రభుత్వ బాలికల పాఠశాల నందు పలమనేరు నియోజకవర్గం పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులకు సహాయ పరికరాలు నమోదుకు గుర్తింపు శిబిరాన్ని ఆర్‌డిఓ పి.భవాని,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ,లతో కలసి ఎమ్మెల్యే యన్.అమరనాద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చిత్తూరు జిల్లాలోని దివ్యాంగులు, వయో వృద్ధులకు ఉచితంగా సహాయ పరికరాల పంపిణీకి జిల్లా విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం సామాజిక న్యాయ సాదికారిత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ( ఏ ఎల్ ఐ ఎం సి ఓ )కాన్పూర్ సహాయ పరికరాల గుర్తింపు శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల కు సహాయ పరికరాల వినియోగం తప్పనిసరి అయినవారికి, అర్హతను బట్టి ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ఉపకరణములకు గుర్తించబడునని తెలిపారు. ఇక్కడికి వచ్చిన విభిన్న ప్రతిభావంతుల సమస్యలను తెలుసుకుని ప్రతి ఒక్కరికి మేలు చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని పలమనేరు నియోజకవర్గం పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధు లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిభిరం ద్వారా ఉచితంగా చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ళ చేతి కర్రలు, నాలుగు కాళ్ళ చేతి కర్రలు, వాకర్స్, చంక కర్రలు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రై సైకిల్, మూడు చక్రాల సైకిళ్ళు , రోలోటర్స్, యం.ఎస్.కిట్స్, అంధుల చేతి వాచ్, అంధుల చేతి కర్రలు, టచ్ ఫోన్, వాయిస్ ఫోన్, ఎల్ బో క్రచస్, బారైన కుష్టు వ్యాధి గ్రస్తులకు లోప్రేసి కిట్లు, డైసి ప్లేయర్, యం.యస్.ఐ.డి. కిట్స్, స్మార్ట్ కెన్ కృత్రిమ అవయములు మొదలగు వివిధ రకములైన ఉపకరణములు పంపిణీ కొరకు గుర్తించబడినవని తెలిపారు. శిభిరమునకు వచ్చువారు రేషన్ కార్డు, ఆదార్ కార్డు, ఆదాయ ధృవీకరణ,సదరన్ పత్రము,4-ఫోటోలు, మొబైల్ నెంబర్, పత్రములు క్యాంపు కు వచ్చు సమయంలో 2-సెట్స్ జిరాక్స్ తీసుకోని రావలెనన్నారు. దివ్యాంగులు మరియు వయోవృద్ధులను ఏవరికీ ఏ పరికరం అవసరమో గుర్తింపు ఎంపిక చేయడం ఈ శిబిరముల ముఖ్య ఉద్దేశ్యంమని, సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ పలమనేరులో నిర్వహించిన శిబిరానికి 861 మంది హాజరు కాగా అందులో 835 మంది వివిధ రకాల పరికరాలకు అర్హులు,25 మంది అనర్హులుగా ఉన్నారని తెలిపారు.ఈ క్యాంపులు 23 న సోమవారం కుప్పం ఆర్ టి సి బస్ స్టాండ్ దగ్గర గల రాజ వారి పార్క్ నందు 24న మంగళవారం రామకుప్పం జెడ్ పి హైస్కూల్ నందు విభిన్న ప్రతిభావంతులు వయోవృత్తుల పరీక్షించి ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఐ. ఎంసిఓ సంస్థ డాక్టరు, పలమనేరు నియోజకవర్గం పరిధిలోని తహాశీల్దార్లు, యం పిడిఓలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో సుప్రీంకోర్టు జడ్జి జెకె మహేశ్వరి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జెకె మహేశ్వరి కుటుంబ సభ్యులతో ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద సుప్రీంకోర్టు జెకె మహేశ్వరి వారిని దేవస్థానం డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరిండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్, అడిషనల్ డిస్టిక్ గురునాథం. పి.ఆర్ఓ రవి టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న 16 స్తంభాలు మండపంలో అయ్యప్ప స్వామిని కొలువు తీర్చి విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు.





## పట్ట భద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నిక లకు తెలుగుదేశం, బీజేపీ, జనసేన..కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆల పాటి రాజేంద్ర ప్రసాద్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజేంద్ర ప్రసాద్ విజయం కోసం ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ ప్రజా సంఘాలు గుంటూరు వివాహ కన్వెన్షన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముక్య అతిథిగా కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ,గవర్నమెంట్ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించడానికి ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేసి ఘన విజయంతో గెలిపించాలని ఆయన కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామం సమయంలో ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు, అరకు ఎంపీ తనూజ రాణిలు వేర్వేరుగా స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





## డిఎంహెచ్ఓగా సుధారాణి బాధ్యతలు స్వీకరణ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సుధారాణి ఆదివారం నగరంలోని స్థానిక జిల్లా వైద్యా ఆ రోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. గతంలో చంద్రగిరి నియోజకవర్గంలో అదనపు ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతి పై చిత్తూరు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అడిషనల్ డీఎంహెచ్వో వెంకట ప్రసాద్ ఇతర వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## విమాశ్రయంలో మంత్రి పార్థసారథికి సాదర స్వాగతం







**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీరాములు పుష్ప గుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్ళారు. మంత్రి నేడు ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నేడు ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని అదనపు కమిషనర్ తెలిపారు.

## శివయ్య సేవలో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఐటీడిపి స్టేట్ సెక్రటరీ శివకుమార్. వారి మిత్రులు ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. వారికి రాహు కేతు పూజలు చేయించి దర్శనం ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలాజీ. ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి ని కలిసిన సిద్ధిక్

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సిద్దిక్ ఆదివారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ లిపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిద్దిక్ కు అభినందనలు తెలియజేసి.. మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని, మైనార్టీ నాయకులు అబ్దుల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు ఆత్మకూరులో సిపిఎం నిరసన



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ఆత్మకూరు పట్టణం మున్సిపల్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం సిపిఎం పార్టీ నిరసన ధర్నా నిర్వహించారు. ప్రపంచం మొత్తం అంబేద్కర్ సిద్ధాంతాలను కొనియాడుతూ ఉంటే దేశంలోని అధికార పార్టీ సాక్షాత్తు పార్లమెంటులో అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడడం చాలా సిగ్గుచేటని వెంటనే కేంద్ర మంత్రి అమీషా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని ఆత్మకూర్ సిపిఎం పార్టీ పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. రాజ్యాంగాలను మార్చి వేయాలని , అంబేద్కర్ సిద్ధాంతాలను రూపుమాపాలని మను ధర్మాన్ని దేశంలో ప్రచారం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఇటువంటి ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ నేతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కె.డేవిడ్ రాజు, సిపిఎం పార్టీ నేతలు లక్ష్మీపతి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సందని, నాగేంద్ర,ఆవాజ్ కమిటీ రాష్ట్ర నేత యస్దాని, ఐద్వా మహిళా నాయకురాలు గుల్జార్ బేగం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు పి.ఎం సోలార్ సూర్య ఘర్ ఉచిత సోలార్ ప్యానల్ పథకము

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుడు 2 కే డబ్ల్యు పి. సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానెల్ ను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో పూర్తి ఉచితంగా పొందవచ్చుని ఏపీఎస్పీడీసీఎల్ డిఇ ఆదివారం ప్రకటన తెలిపారు. ఇది ఇప్పుడు వాడుకుంటున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి అదనం వాడుకొని, మిగిలిన యూనిట్లకు డిపార్ట్మెంట్ వారు ఆ రోజు ఉన్న యూనిట్ రేట్లను బట్టి మీ ఖాతా నందు డబ్బు జమ చేయడం జరుగుతుంది. ఇది వినియోగదారుని కి అదనపు ఆదాయం సమకూరుస్తుంది. ఇందుకోసం చేయవలసిం దల్లా వినియోగదారుడు కరెంటు సర్వీసు కు సంబంధించిన వివరాలను pmsuryaghar.gov.in వెబ్ సైట్ లో నమోదు చేయడమే మిగతా మొత్తం ప్రభుత్వమే పూర్తి సబ్సిడీతో సోలార్ ప్యానల్ ను బిగించడం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క ఎస్సీ / ఎస్టీ విద్యుత్ వినియోగదారులు సద్వినియోగపరచుకొని అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోగలరు. వెబ్సైటులో మీ వివరాలు నమోదు చేయడం కోసం మా విద్యుత్ సిబ్బంది మీకు సహకరిస్తారు.

## బి.ఆర్ అంబేద్కర్ ని అనేక రకాలుగా

# అవమానించిన "కాంగ్రెస్" పార్టీ..

### కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరు ఉచ్చరించే నైతిక హక్కు లేదు



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** గత 60 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అనేక రకాలుగా అవమానించిన "కాంగ్రెస్" పార్టీ.. గతవారం పార్లమెంట్ లో చర్చ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారి వ్యాఖ్యలను వక్రీకరించి, డాక్టర్ అంబేద్కర్ ని మళ్లీ మళ్లీ "అవమానించిన విధానానికి" వ్యతిరేకంగా ఈరోజు నెల్లూరు వి ఆర్ సి సెంటర్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు "నిరసన" తెలియజేసి..విగ్రహానికి "పాలాభిషేకం" చేసి "పుష్పాంజలి" సమర్పించడం జరిగింది! ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(ఎస్సీ మోర్చా) "బైరి శ్రీనివాస్" మరియు రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి కందికట్ల మాట్లాడుతూ.. రెండుసార్లు ప్రత్యక్ష ఎన్నికల లో డాక్టర్ అంబేద్కర్ గారిని అవమానకర రీతిలో "ఓడించిన చరిత్ర" కాంగ్రెస్ పార్టీది. దేశానికి ఎనలేని సేవ చేసిన డాక్టర్ అంబేద్కర్ కి "భారతరత్న" ఇవ్వకుండా "అవమానించిన చరిత్ర" కాంగ్రెస్ పార్టీది. అలాంటి నీచ సంస్కృతి, చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరు ఉచ్చరించే నైతిక హక్కు లేదని తెలిపారు " డాక్టర్ అంబేద్కర్ పేరును తమ యొక్క నీచ రాజకీయాలకు వాడుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు" 2014 లో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన "నరేంద్ర మోడి" మొదటిసారి పార్లమెంట్లో మాట్లాడుతూ.. నాలాంటి వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి భారతదేశానికి ప్రధాన మంత్రి అయ్యాడంటే ,ఆ గొప్పతనం డాక్టర్ అంబేద్కర్ రాసిన "రాజ్యాంగానికి దక్కుతుందని"తెలిపారు డాక్టర్ అంబేద్కర్ జీవితంతో ముడిపడిన ఐదు ప్రాంతాలను "పంచ తీర్థాలు"గా అభివృద్ధి చేసిన ఘనత నరేంద్ర మోడి కి, బిజెపి దక్కుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(ఎస్సీ మోర్చా) బైరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి కందికట్ల, ఎస్సి మోర్చా అధ్యక్షులు పరుశు మధు, జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు, బి.జె.వై.ఎం జిల్లా అధ్యక్షులు అశోక్,నాయకులు రాములు, మదన్,రఘు రామయ్య, సుబ్బారావ్, మస్తాన్ గౌడ్,కిషోర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# 80 వేలు నగదు దాతృత్వం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన 8 మంది కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10,000 వంతున మొత్తం 80 వేలు నగదునుఆదివారం దాతృత్వం చేశారు. సంవత్సరం పైగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత ,శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10,000 ఆర్థిక సహాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది.

1 వ వార్డు పరిధిలోని ఏసుపోగు పెంచలయ్య,
4 వ వార్డు పరిధిలోని పోతల రాగయ్య, 7 వ వార్డు పరిధిలోని షేక్ కరిముల్లా,
9 వ వార్డు పరిధిలోని కామిశెట్టి రామచంద్ర రావు,
11 వ వార్డు పరిధిలోని తంగేళ్లపల్లి లక్ష్మమ్మ,
13 వ వార్డు పరిధిలోని శాగలముడి పెంచలయ్య,
15 వ వార్డు పరిధిలోని కోమరగిరి నారమ్మ,
23 వ వార్డు పరిధిలోని, పటాన్ బాబులు ఇటీవల కాలంలో మృతి చెందారు.

ఈ కుటుంబాలను పరోక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ..10,000/- వంతున మొత్తం రూ.80,000/- దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మీ కుటుంబాలకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ. 10000/- దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి గారికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వారి యొక్క దాతృత్వానికి కంటి నుంచి జారుతున్న ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేస్తూ. ఇంటి పెద్ద దిక్కున కోల్పోయి రేపు పెద్దకర్మకాండ ఎలా చేయాలో అర్థం కాని పరిస్థితిలో మీ రాక మీ సహాయం మా చీకటి బ్రతుకుల్లో ఒక వెలుగు అని కన్నీటితో కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతూ బ్రతుకు జీవనం గడుపు తుంటే నేనున్నాను అంటూ మీరు ఈరోజు మాకు చేస్తున్న ఈ రూ.10,000/- ఆర్థిక సహాయం ఇప్పుడున్న ఈ కష్టాల్లో మాకు ఎంత పెద్ద మొత్తమో అర్థమవుతుందన్నారు. ఈ సహాయం మా జీవితకాలం గుర్తుపెట్టుకుంటాము. ఇదే కాకుండా ఈ కష్టకాలంలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో డెత్ ఫ్రీజర్, కైలాస రధము, పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన మీకు జీవితకాలం రుణపడి ఉంటామని కన్నీటి పర్వంతం అయ్యారు. ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.వి.శేషారెడ్డి, జయంద్రప్రసాద్ రెడ్డి, నారసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుభారతీ సేవా సమితి వారి మంచి మాట




**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** తెలుగు భారతి సేవాసమితి నిర్వహించే ప్రతి నెల మంచి మాట కార్యక్రమంలో భాగం గా ఆదివారం స్థానిక గ్రంధాలయం వద్ద నిర్వహించగా ప్రధాన వక్తగా ప్రగతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాం డెంట్ రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ' గురించి సుధీర్ఘంగా ఉపన్యసిస్తూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, ఇది అనేక తరం వ్యక్తులు ఒకే చోట కలిసి జీవించే విధానానికి చిహ్నమని, ప్రేమ, అనుబంధం: ఉమ్మడి కుటుంబంలో సభ్యుల మధ్య ప్రేమ, అనుబంధం చాలా బలంగా ఉంతాయని రామ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ఆదరించి, సహకరించే మనసును పెంపొందించుకుంటారని, ఆర్థిక భద్రత: ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో ఆదాయాన్ని అందరూ కలిసి పంచుకుంటారని, వనరుల సమర్థ వినియోగం ద్వారా ఆర్థిక సమస్యలు తేలిక గానే పరిష్కారమవుతా యన్నారు. ప్రతి ఒక్కరికీ కుటుంబ బాధ్యతలు పంచబడతాయని, పిల్లల సం రక్షణ, వృద్ధుల సౌకర్యం వంటి పనులు అన్ని సమన్యాయంగా నడుస్తాయని, వ్యక్తిత్వ వికాసం: పెద్దవారి జీవిత అనుభవాలు, సలహాలు తరాల వారసత్వం గా మిగిలి, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, సాంప్రదాయాలు, ఆచారాలు, ఆత్మీయ సంబంధాలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ద్వారా తరతరాలు గా కొనసాగుతాయని, కుటుంబ సభ్యుల మద్దతు వల్ల ఒంటరితనం, మానసిక ఒత్తిడి లాంటి సమస్యలు తగ్గుతాయని, సంక్షేమం: వృద్ధులు, పిల్లలు, బలహీన వర్గాల సంక్షేమానికి ఉమ్మడి కుటుంబం గొప్ప వేదికగా ఉతుందని, ఆధునిక కాలంలో ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయని, వారు ఉమ్మడి కుటుంబ వ్యవస్తలో ఉండే అనేక సౌలభ్యాలు కోల్పోతున్నారని వక్త రామమోహన్ రెడ్డి గారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షులు అంకినపల్లి గోవిందరెడ్డి, సహ ప్రధాన కార్యదర్శి జి. రామిరెడ్డి, మండల పరిషత్ ఏ వో శ్రీనివాసరావు, సహప్రధాన కార్యదర్శి కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవసలహా దారులు ఎస్ వి రమణయ్య, కె వి శేషారెడ్డి, వి.నారాయణ రావు, అర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రమణ్యం, తెలుగు భారతి సేవాసమితి ప్రతినిధులు రామయ్య స్వామి, నరసింహారెడ్డి, కలిశెట్టి రవీంద్ర కుమార్, ఓంకారం శ్రీనివాస రాజు, వై జి శివరామిరెడ్డి, రమేష్ అమరావతి, సురేష్ బాబు, పెంచలరెడ్డి, వెంకయ్య, వేంకటేశ్వర్లు , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాటకు తప్పని నేత వైఎస్ జగన్





## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్** :పేద ప్రజలకు తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఐదేళ్ల పాటు సువర్ణ పాలన అందిం చిన , మాటకు కట్టుబడే మహా నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు, పండ్లు, బ్రెడ్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాలప్రజలు సుఖంగా ఉన్నారని పేర్కొన్నారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారన్నారు. రాజకీయాల్లో వైఎస్ జగన్ ప్రస్తావన ఒక చరిత్ర అని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైఎస్ జగన్ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. అలాంటి జగన్ మోహన్ రెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగం మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటి మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి,ఆరవేడు సర్పంచ్ సూరం ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య యాదవ్, చెరుకూరు కామాక్షయ్య నాయుడు,వైసిపీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ముడి మల్లికార్జున, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సూరి మదన్ మోహన్ రెడ్డి, వెంగళరెడ్డి,బాలచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, బాల అంకయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయబ్, శ్రీనివాసులునాయుడు, హరిబాబు, మణి, జబ్రము అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## గెలుపొందిన జనసేన సభ్యులకు అభినందన

ఆత్మకూరు, మేజర్ న్యూస్ : ఆత్మకూరు నియోజకవర్గం లో జనసేన పార్టీ తరపున వివిధ సాగునీటి సంఘాలలో ఎన్నికైన వైస్ చైర్మన్ లను డైరెక్టర్లను ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ శనివారం రోజు అభినందించారు. ఈ మేరకు నీటి సంఘం వైస్ చైర్మన్ కరివేటి తిరుపతి, సభ్యులు లక్ష్మిశెట్టి సుమలత, పగడాల శ్రీహరి, గూడం శెట్టి దొరస్వామి శెట్టి లను సన్మానించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పై కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు జేపీ ప్రసాద్, మావిళ్ళ ఆనంద్, బత్తల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘటిక సిద్దేశ్వరంలో ఘనంగా కాకర్ల సంహిత్ జన్మదిన వేడుకలు..!

### శివునికి అభిషేకం, అన్నపూర్ణాదేవికి కుంకుమ పూజ చేసిన శ్రీ కాకర్ల కుటుంబ సభ్యులు..!

### శివుని సన్నిధానంలో కేక్ కట్ చేసిన కాకర్ల సంహిత్, శుభాకాంక్షలు తెలిపిన సీతారాంపురం మండల నాయకులు..!



**సీతారాంపురం మేజర్ న్యూస్** : సీతారాంపురం మండలం ఘటిక సిద్దేశ్వరంలో స్వయంభుగా వెలసిన పరమ శివుని సన్నిధానంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తనయుడు శ్రీ కాకర్ల సంహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు ఆదివారం నాడు ఘటిక సిద్దేశ్వరం చేరుకోగా ఆలయ పీఠాధిపతి కాశయ్య స్వామి దేవాలయ లాంఛనాలతో సత్కరించారు. అనంతరం సీతారాంపురం మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణాహుతితో స్వాగతం పలికి పరమశివునికి కాకర్ల సంహిత్ చేతుల మీదుగా అభిషేకం, అన్నపూర్ణాదేవికి కుంకుమ పూజ, చేశారు. అనంతరం కాకర్ల సంహిత్ పుట్టినరోజు కేకును కట్ చేయగా నాయకులు భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు కాశీ రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు ,ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు కాకర్ల వెంకట సుబ్బానా యుడు శ్రీమతి మస్తానమ్మ , ఎమ్మెల్యే కార్యాలయ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, పిఏ హరినాథ్, పాశం నరసింహనాయుడు, మధు రెడ్డి, మనో ప్రకాష్, వెంగప నాయుడు, ఇతర నాయకులు ఉన్నారు.

# ఆత్మకూరులో దివ్యాంగుల ప్రత్యేక శిబిరం






**ఆత్మకూరు, మేజర్ న్యూస్** : ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర వికలాంగుల నైపుణ్యాభివృద్ధి , పునరావాసం మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రము,నెల్లూరు వారి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక దివ్యాంగుల, వయో వృద్ధుల శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సి ఆర్ సి సంస్థ వికలాంగుల కోసం మూడు చక్రాల వాహనాలు, వీల్ చైర్ లు, వినికిడి యంత్రాలు మొదలైన పరికరాలను అందిస్తుందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ 21 రకాల వికలాంగుల పునరావాసం కోసం ఈ నెల్లూరు సి ఆర్ సి వారు అనేక రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యుకేటర్ ఎం.రఘు మాట్లాడుతూ ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్, స్పీచ్, ఆడియోలా జికల్ సేవలు, ఫిజియోథెరపీ, ఓరియెంటేషన్ మొదలైన సేవలు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, విస్తరణాధికారి డేవిడ్, స్పెషల్ ఎడ్యుకేటర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన



**సైదాపురం మండలం మేజర్ న్యూస్** :- సైదాపురం మండలంలోని దళిత సంఘాలు అన్నీ కూడా రాజ్యాంగ రూపకర్త అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో బిజె.పి సీనియర్ నాయకులు కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సైదాపురం మండల కేంద్రంలో దళిత బహుజనుల ఐక్య వేదిక ఆధ్వర్యంలోలో నిరసన తెలుపుతూ కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత బహుజనుల ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు మండల పశువైద్య అధికారి డాక్టర్ బొడ్డు ప్రసాద్, దళిత అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య , ఉపాధ్యక్షులు కట్లా రమణయ్య , సుబ్బయ్య , మణి తదితరులు నిరసనలు తెలిపారు.

## బలిజల ఆత్మగౌరవ సభ విజయవంతనికి పిలుపు



**సీతారామపురం మేజర్ న్యూస్** : నెల్లూరు కాపు భవన్ లో ఈనెల 29న నిర్వహించ నున్న బలిజల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సీతారామపురం మండల బలిజ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. సీతారామపురంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆత్మగౌరవ సభలో కాపునాడు చైర్మన్ మిరియాల వెంకటరావు జయంతి వేడుకలు, వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలను సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీతారామపురం మండలంలోని బలిజలు పెద్ద సంఖ్యలో హాజరై సభ విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో శిగే కొండయ్య, రామిశెట్టి తిరుపతయ్య, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, గుండా సురేష్, పసుపులేటి వికాస్ బాబు, బాలయ్య, కాశయ్య, సుబ్బారావు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డ్ గ్రహీత అన్నపురెడ్డికి అభినందన సన్మానం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్** : తెలుగు భారతి సేవాసమితి ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి వేంకటరెడ్డి అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలుగు కళారత్నాలు సాహితీ కళా సమితి వారి సకల కళా ప్రదర్శనల్లో అవార్డ్ పొందిన సందర్భంగా తెలుగుభారతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి అభినందించారు. సకల కళా ప్రదర్శనలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వెంకటరెడ్డి పేరు నమోదు చేస్తూ విజయవాడలో ఘన సన్మానం పొందినన శుభ సందర్భంగా వారికి తెలుగు భారతి సేవాసమితి తరపున హృదయ పూర్వక శుభాభినంధనలు తెలిపారు. ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుభారతి సేవాసమితి ప్రతినిధులు సోమవరపు సుబ్బరాయుడు, ఎస్ విరమణయ్య, గోవిందరెడ్డి, రవీంద్ర కుమార్, నారాయణ రావు, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, శేషారెడ్డి, శివరామి రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామయ్య స్వామి, శ్రీనివాస రాజు, రమేష్, సురేషు బాబు, పెంచలరెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో విద్యార్థిని మృతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డి పల్లి మండలం, నెల్లిపట్ల పంచాయితీ, ఓటేరుపాళ్యం గ్రామానికి చెందిన గుణశేఖర్ కుమార్తె రక్షిత (12) కడపనత్తం హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నది. గత10 రోజులుగా డెంగ్యూ జ్వరంతో తిరుపతి రుయా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. విద్యార్థిని రక్షిత మరణ వార్త తెలుసుకొన్న గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు శోక సముద్రంలో మునిగిపోయారు.

## డీ ఎం పురం ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణితం అవగాహనతో నేర్చుకోకుంటే గణితం ఒక రాక్షసి లా బయపెడుతుందని ప్రదర్శన చేసిన డీ.ఎం. పురం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి కమల్. పరీక్షల కారణంగా 26వ తేదీన గణిత దినోత్సవం నిర్మిస్తున్నట్లు హెచ్.ఎం కేశవులు తెలిపారు. విద్యార్థులు 50గణిత నమూనాలు ప్రదర్శిస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ త్యాగరాజు ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, తిరుమల రాజు, రాములు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితం శాస్త్రం సైన్స్ అండ్ టెక్నాలజీకి మూలస్తంభం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో "జాతీయ గణిత దినోత్సవం"జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూల స్తంభం వంటిదని, మానవ నాగరికత పురోగతికి గణితశాస్త్రం ఎంతగానో తోడ్పడిందని తెలియజేశారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను వివరించారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి డిసెంబర్ 22 తేదీని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని, 2012వ సంవత్సరం నుంచి ప్రతి ఏడాది జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా రామానుజన్ సంఖ్య 1789 గురించి వివరించారు. గణితంలో నిష్ణాతులైతే ఏ శాస్త్రంలోనైనా రాణించగలరని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సీఎన్ లత, జోగి ప్రసాద్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధికి ప్రత్యేక కృషి



**రొంపిచెర, మేజర్‌న్యూస్:** దివ్యాంగులు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు తెలిపారు. రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో, హైస్కూల్ వీధిలో అనారోగ్యంతో బాధపడుతున్న దిలీప్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అన్నింటినీ అందించేందుకు ముందుంటామన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే స్టిక్కులు, బ్యాటరీ సైకిల్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్ లు, టాయిలెట్ చైర్ లను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పుంగునూరు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన దివ్యాంగుల సమావేశానికి హాజరై మండలంలోని దివ్యాంగుల సమస్యలపై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మదలీ, కార్యవర్గ సభ్యులు బాషా, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## రెండు వాహనాలకు ఓకే నంబర్... స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం చిత్తూరు నుండి పుత్తూరు మెయిన్ రోడ్డులోని అమ్మపల్లి క్రాస్ వద్ద ఉదయం స్థానిక ఎస్సై రాజు కుమార్, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించాను, వాహనం తనిఖీ చేస్తున్న సమయంలో రెండు టీఏటీఏ గూడ్స్ క్యారియర్ వాహనాలు మా వైపు వచ్చాయి, రెండు టాటా ఏసీఈ గూడ్స్ వాహనాలపై ఒకే రిజిస్ట్రేషన్ నంబర్ ఉంది. అప్పుడు రెండు గూడ్స్ వాహనాల యజమానిని విచారించగా అతని పేరు హేమ కుమార్, ఈదువారిపల్లి గ్రామం, కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లా, అతను చెప్పాడు. ఒక వాహనం కోసం వాహన రికార్డులను కలిగి ఉండటం అంటే, గూడ్స్ క్యారియర్ బేరింగ్ నెం. ఏపీ-04-వి-5035, అతని వద్ద మరొక గూడ్స్ వాహనం కోసం రికార్డులు లేవు. కాబట్టి, పోలీ సులు చలాన్‌లను తప్పించుకోవడం కోసం, అతను రెండు వాహనాలకు రిజిస్ట్రేషన్ నంబర్ ఎపి04వి5035ని ఫిక్స్ చేశాడు. తదుపరి చర్యలు తీసుకునేందుకు రెండు టాటా ఏసీఈ గూడ్స్ వాహనాలను సేఫ్ కస్టడీ కోసం కే నగర్ పీఎస్‌కు తరలించారు. తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.




## క్రీడల్లో రాణిస్తే నిజ జీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుంది

### - విద్యార్థులకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సూచన

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని నగరి నియోజకవర్గ. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విద్యార్థులకు తెలిపారు. ఆదివారం పుత్తూరు ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల ఖో ఖో ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగారు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సాహించడానికి క్రీడలలో వున్న క్రీడా కోటాను రెండు నుండి మూడు శాతానికి పెంచి క్రీడాకారులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సూచించారు. క్రీడల్లో రాణిస్తే నిజజీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా మన ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి ప్రోత్సాహాలు ప్రకటించారని తెలిపారు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చాలని కృత నిశ్చయంతో ఉన్నారని కొనియాడారు. అనంతరం ఖో ఖో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి జయరామయ్య, తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, అబ్జర్వర్ ఈశ్వర్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కందలి గ్రామంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



**గూడూరు రూరల్, మేజం న్యూస్:** మండలంలోని కందలి గ్రామంలోని సీయోను ప్రార్ధనా మందిరంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలలో నిర్వహించారు. ఆదివారం ఉదయం విశ్రాంత ఉపాధ్యాయిని కూరపాటి మెర్సిమ్మ జ్ఞాపకార్ధం వయోవృద్దులకు,పిల్లలకు చలి కంబళ్ళను సంఘకాపరి బ్రదర్ బాబ్జి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన యస్సీ,యస్టి అట్రాసిటి కమిటి సభ్యులు కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మా అప్తుడు బాబ్జి ప్రార్ధనామందిరాన్ని సందర్శించి వయోవృద్దులను సత్కరించడం మాకు సంతృప్తిగా భావిస్తున్నామన్నారు. మాకుటుంబ సభ్యులందరూ ఈకార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోషమన్నారు. అనంతరం మందిరంలోని విశ్వాసులందరికీ పండ్లు ఫలహారాలను పంచిపెట్టారు .పైకార్యక్రమంలో సంఘ సహవాసులు బాస్ స్వచ్చంధ సేవా సంస్థ భాధ్యులు కార్యదర్సి సుప్రియ యశ్వంత్ భావన తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ కులస్తులు ఆత్మీయ సమావేశం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న బంగారుపాళ్యం వజ్రాలపురం లో వెలసియుండు శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు జిల్లా గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9:30కు నిర్వహిస్తున్న 21వ ఈడిగ గౌడ్ కుల ఆత్మీయ వనభోజన సమారాధన మహొూత్సవానికి జిల్లాలోని ఈడిగా గౌడ్ కులస్తులు, గౌడ్ ఉద్యోగులు, కుటుంబ సమేతంగా విచ్చేసి నిర్వహిస్తున్న వివిధ రకాల ఆటలు, పాటలు నృత్య పోటీలలో పాల్గొని సహ బంతి భోజనాలు చేసి ఒకరినొకరు పరిచయము చేయు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన వారికిబహుమతులు ప్రధానం చేయబడునని తెలిపారు. ఇందులో కార్యక్రమ వివరాలు శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అమ్మవారికి అభిషేకం పిల్లలకు పెద్దలకు మహిళలకు వృద్ధులకు వేరువేరుగా ఆటల పోటీలు, పాటల పోటీలు,డాన్స్ పోటీలు,గౌడ్ వివాహ పరిచయ వేదిక సహ బంతి భోజనము చేయబడును. జయసింహ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వ తరగతిలో550 మార్కులు పైగా ఇంటర్మీడియట్ లో 950 మార్కులు పైగా వచ్చినవారికిబహుమతులు ప్రధానం చేయబడును. ఈ కార్యక్రమానికి మన ఈడిగా గౌడ్ కుటుంబ సభ్యులందరూ అత్యధిక సంఖ్యలో పార్టీలకు అతీతంగా మన ఐక్యతను చాటే విధంగా ఇందులో పాల్గొని వనభోజనమును స్వీకరించి మన సంఘం పెద్దల సందేహాలు విని మన సంఘీయుల అభివృద్ధి కొరకు అందరూ కదలి రావాలని రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి బుసా నాగరాజు గౌడు, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, జిల్లా అధ్యక్షులు మద్దిలేటి కృష్ణమూర్తి గౌడ్ తెలియజేశారు.

## ఏనుగుల దాడిలో మృతి చెందిన శంకరప్పకు నివాళులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని బైరెడ్డి పల్లి మండలం కుప్పనపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప నిన్నటిరోజు ఒంటరి ఏనుగు దాడిలో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం కుప్పనపల్లి లోని వారి నివాసం వద్దకు బైరెడ్డిపల్లి మండల, పంచాయతీ నాయకులు, గ్రామస్థులతో చేరుకొని శంకరప్ప పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ....ప్రభుత్వం వారు శంకరప్ప మృతికి పరిహారంగా ప్రకటించిన ఎక్షిగ్రెసియాను పెంచి వీలైనంత తొందరగా బాధిత కుటుంబ సభ్యులకు అందించాలని,అలాగే ఈ ఏనుగు దాడులను అరికట్టడానికి కృషి చెయ్యాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంటకృష్ణ మూర్తి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా 3 వ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు 2024-25 ఆదివారం ముగిశాయి. స్థానిక మురుగానిపల్లిలోని న్యూయార్క్ పాఠశాల స్కేటింగ్ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్ - 4 నుంచి అండర్ - 16 స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 50 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయా విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్పీడ్ స్కేటింగ్ క్రీడా అసోసియేషన్ కార్యదర్శి, జిల్లా చీఫ్ కోచ్ కార్తీక్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈనెల 28, 29 వ తేదీల్లో తిరుపతి నగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులు వచ్చే ఏడాది జనవరి 31వ తేదీతో పాటు ఫిబ్రవరి 1, 2 వ తేదీల్లో తమిళనాడు రాష్ట్రం మధురైలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. 200, 400, 1000 మీటర్ల విభాగాలకు నిర్వహించిన స్కేటింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన రావడం హర్షనీయమన్నారు. జిల్లా నుంచి అత్యుత్తమ స్కేటింగ్ క్రీడాకారులను తయారుచేయడమే ధ్యేయంగా తాను కోచింగ్ ఇస్తున్నట్లు కార్తీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఎంపిక పోటీల పరిశీలకులు శ్రీమన్నారాయణరెడ్డి, అసిస్టెంట్ కోచ్లు లోక, వరుణ్ తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కనిపించే దేవతామూర్తులు వేమిరెడ్డి దంపతులు..



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** జిల్లా బీసీసేన అధ్యక్షులు నిమ్మల నాగార్జున్ యాదవ్ బుచ్చిరెడ్డిపాలెంలో నివాసముంటున్న నిమ్మల నాగర్జున తల్లిగారైన ఉమా కొంతకాలంగా క్యాన్సర్ బారిన పడి అదేవిధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తరుణంలో ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో నాగార్జున కుటుంబ సభ్యులు తిరుపతిలోని సిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు . అనంతరం నాగార్జున కుటుంబ సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి వాళ్ల సమస్యను తీసుకెళ్లి చెప్పగా వెంటనే స్పందించిన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అక్కడ డాక్టర్లతో మాట్లాడి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆమెకు ఆపరేషన్ విజయవంతం కావడంతో ఆమె కుమారుడు నాగార్జున జీవితాంతం వేమిరెడ్డి దంపతులకు నేను నా కుటుంబం రుణపడి ఉంటామని ఆమె చేసిన సహాయం మేము మరిచిపోమని సేవ చేయడంలో వేమిరెడ్డి దంపతులకు సాటి ఎవరూ లేరని అన్నారు. అదేవిధంగా కనిపించని దేవుళ్ళు శివపార్వతులు అయితే కనిపించే దేవతామూర్తులు వేమిరెడ్డి దంపతులని వేమిరెడ్డి దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాగార్జున వారి కుటుంబ సభ్యులు స్నేహితులు ఈ కార్యక్రమంలో నిమ్మల నాగార్జునా యాదవ్ స్నేహితులు లక్ష్మణ్ రావు, వంశి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కరీం,అఖిల్ పాల్గొన్నారు.

## గడపగడపకు గిరిధర్ రెడ్డి క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నెల్లూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నెల్లూరు రూరల్ 29వ డివిజన్ కి చెందిన నవీన్ రెడ్డి, గీతాకృష్ణ రూపొందించిన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ లను నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి క్యాలెండర్ ను రూపొందించారని అభినందించారు. ప్రతి డివిజన్లో నాయకులు ప్రజలతో మమేకమై అందుబాటులో ఉండాలన్నారు. గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం అద్భుతంగా సాగుతుందన్నారు. అనంతరం 29వ డివిజన్ కు చెందిన యువనేత నవీన్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం వెనక కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. చరిత్రలో శ్రీరాముడికి లక్ష్మణుడు లాగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిరంతరం అన్న శ్రీధర్ రెడ్డి వెనక అండదండగా ఉన్నారన్నారు. టిడిపి నాయకులు గీతా కృష్ణ మాట్లాడుతూ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గడపగడప కార్యక్రమంకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోందని భవిష్యత్తులో కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ క్యాలెం డర్లను రూపొందించామని రూరల్ నియోజకవర్గం లో గడపగడపకు వీటిని పంపిణీ చేస్తామని తెలియజేశారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కనుపర్తి గంగాధర్, టిడిపి 29వ డివిజన్ ఇంచార్జ్ గుద్దేటి చెంచయ్య, టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి అస్లాం, నారాయణరెడ్డి నరేందర్ రెడ్డి రవి కుమార్ రెడ్డి మౌలాలి షాజహాన్ శివ గోవర్ధన్ చంద్ర, వెంగ బాబు, కృష్ణ ,మస్తాన్ వలి, దస్తగిరి, వినయ్, రజిని తదితరులు పాల్గొన్నారు.





## సోంపల్లి ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**సీతారాంపురం మేజర్ న్యూస్** : సీతారాంపురం మండలం సోంపల్లి గ్రామంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నేలటూరి జాషువా, జమ్మలమడుగు ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ ను కట్ చేసి మండల క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుప్రభు దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు శ్రీ కాకర్ల వెంకటసుబ్బ నాయుడు, శ్రీమతి మస్తానమ్మ, తనయుడు కాకర్ల సంహిత్, ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య ,పి ఏ హరినాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి, పిడతల తిరుపతయ్య, భూతపాటి వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## వేమిరెడ్డి దంపతుల విరాళం



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు రూరల్ పరిధిలోని వేదాయపాలెంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న సహస్ర కలశాభిషేకం, మహా మృత్యుంజయ హెూమాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు 3 లక్షల విరాళం అందించారు. ఆదివారం ఈ మేరకు నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఆలయ ఛైర్మన్ శేషగిరి రావు, కమిటీ సభ్యులకు నగదును ఆయన అనుచరులు విరాళం అందించారు.శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నేటి నుంచి 25వ తేదీ వరకు మహా మృత్యుంజయ హెూమం, సుదర్శన హెూమం, సహస్ర కలశాభిశేషకం జరగనున్నాయి. వీటికి ప్రధాన దాతలుగా వేమిరెడ్డి దంపతులు వ్యవహరించనున్నారు. ఈ నేపథ్యంలో 3 లక్షల విరాళం అందించి భక్తిభావం చాటుకున్నారు.

## కోడి పందాలపై పోలీస్ దాడులు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడు పొలాల్లో ఆదివారం పోలీసులు కోడిపందెం నిర్వహిస్తున్న చోట దాడులు నిర్వహించారు. సి ఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఎస్ ఐ లు షేక్ జిలాని, ఎస్ సాయిప్రసాద్ లు తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. కోడిపం%జ%దెం నిర్వహిస్తున్న ఐదు మందిని అదుపులోకి తీసుకొని 8కోళ్లను, 19 మోటర్ సైకిళ్లను స్వాదినం చేసుకున్నారు.



## శ్రీ కాకర్ల సంహిత్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం..



**కలిగిరి మేజర్ న్యూస్:** ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ తనయుడు శ్రీ కాకర్ల సంహిత్ పుట్టినరోజు సంద ర్భంగా వింజమూరు మండలం బొమ్మ రాజు చెరువు సమీపంలో శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు శ్రీ కాకర్ల యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత రక్తదాన శిబిరంలో 50 మందికి పైగా యువత పాల్గొని తమ రక్తాన్ని దానం చేస్తూ వినూత్న రీతిలో శ్రీ కాకర్ల సంహిత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పురోహితులు మంత్రోచ్ఛరణతో ఆశీర్వాదాలు అందించారు. జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ అభినందిస్తూ మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం అన్నారు. యువత రక్తదానం చేయుట మంచి అలవాటు అని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమం మా కుమారుడు శ్రీ సంహిత్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. యువత అందరికీ ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాకర్ల యువసేన సభ్యులు తమ్మినేని మనో ప్రకాష్, పిచ్చపాటి పవన్ కళ్యాణ్, పిచ్చపాటి భార్గవ్, ఉమాసాయిరామ్, ఇమ్రాన్, జిర్రా మాల్యాద్రి మరియు శ్రీ కాకర్ల కుటుంబ సభ్యులు శ్రీ కాకర్ల వెంకట సుబ్బానాయుడు శ్రీమతి మస్తానమ్మ శ్రీ కడియాల వెంకటేశ్వర్లు శ్రీమతి పద్మావతి, రావిపాటి సాంబయ్య ఇతర నాయకులు తదితరులు తమ ఆశీర్వాదాలు అందించారు.

## కోడి పందాల స్థావరాలపై ఎస్ఐ దాడి



**దగదర్తి మేజర్ న్యూస్:** దగదర్తి ఎస్సై జంపాని కుమార్ మరియు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు ఆదివారం తురుమెళ్ళ అటవీ ప్రాంతంలో కోడిపం దాలు నిర్వహిస్తున్న వారిపై దాడి చేసి ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు కోళ్లను మరియు 1410 రూపాయలను మరియు మూడు మోటార్ సైకిళ్లను సీజ్ చేయడం జరిగినదని, దగదర్తి మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, అక్రమ మద్యం అమ్మకాలు, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జంపాని కుమార్ తెలిపారు.

## బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలి



**నెల్లూరు మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ సర్వోదయ కళాశాల నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ కన్వీనర్ పిచ్చయ్య కి ఏపీ యువజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కూరపాటి గోపాల్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 90 శాతం బీసీ , ఎస్సీ, ఎస్టీ మైనార్టీ మరియు నిరుపేద విద్యార్థులు చదువుతున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో 48 శాతం మహిళా విద్యార్థులు ఉన్నారన్నారు. ఎంతోమంది చిరు ఉద్యోగులు పదోన్నతుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు పొంది ఉన్నత స్థాయికి పోయినవారు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఉదాహరణకు గంధం చంద్రుడు ఐఏఎస్ అని తెలిపారు.అయితే రాష్ట్రం విభజన అనంతరం పది సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థుల ప్రవేశాలను తెలంగాణ ప్రభుత్వం తీసుకోవడం లేదు.ఆంధ్ర రాష్ట్రంలో 2023 -24 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్లోని అభ్యాసక సహాయ కేంద్రాల్లో 12,000 మంది విద్యార్థులు చేరారని మొత్తం అన్ని కోర్సులు పీజీలో దాదాపు 15 వేల మంది విద్యార్థులు వున్నారన్నారు. డిగ్రీ పీజీ దాదాపు మొత్తం 35,000 మంది విద్యార్థులు ఈ యొక్క యూనివర్సిటీలో అడ్మిషన్ పొందారన్నారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారా లేదా అని అనుమానం తో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్షణమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిబ్బంది రత్నయ్య గారు మాజీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొప్పోలు రఘు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల జనసేన జెండా ఎగురవేయాలి

**- నూనె మల్లికార్జున యాదవ్**

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్:** జిల్లాలో అన్ని మండల స్థాయి పట్టణ నగర స్థాయిలో పార్టీని విస్తరించేందుకు జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనలు సలహాల తో ప్రతి ప్రాంతంలోనూ జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకెళ్దామని జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ పిలుపునిచ్చారు... ఆదివారం నెల్లూరు నగరంలోని పదవ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట సెంటర్లో జనసేన పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు... ప్రజలకు పార్టీ కార్యకర్తలు అత్యంత చెరువుగా ఉన్నప్పుడే వారు సమస్యలను తమ దృష్టికి తెస్తారని ఆయన అన్నారు.... కోటమి ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు అన్నారు... ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గురుకుల కిషోర్. కాకు మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

